
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 18, ఫిబ్రవరి 2024
పేజీలు: 04




# తీరు మారలేదు

# ఆ ప్రభుత్వోగి బడికి రాలేదు

- నెల 15రోజుల నుండి పాఠశాలకు డుమ్మా..
- విధులకు హాజరు కాకపోవడం వెనక ఆంతర్యమేంటి?
- ఉడుమిళ్ళ ప్రాథమిక పాఠశాలలో ఓ ప్రభుత్వ ఉద్యోగి పనితీరు
- సంబంధిత అధికారుల పర్యవేక్షణ ఏమైనట్లు..?





**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి పోకస్న్యూస్)-చారకొండ వెంకటేష్ ఫిబ్రవరి 17:**

**గత నెల 15 రోజులకు పైబడి** ఓ ప్రభుత్వ ఉద్యోగి పాఠశాలకు రాకుండా డుమ్మ కొట్టడం వెనక ఆంతర్యం ఏమిటని ఆ గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదర మండలం ఉరి మిళ్ళ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల పనితీరు పై నేటి ఫోకస్ న్యూస్ శనివారం మరోసారి వెలుగులోకి తీసుకురావడం జరిగింది. నేటికీ మిగతా 2లో..



# జాతరలో విస్తృత వైద్య సేవలు



- మంత్రి సీతక్క..
- మేడారం జాతరలో ఫుడ్ పాయిజన్ కాకుండా చూడాలి..
- హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా
- అత్యధికంగా 40 బైక్ అంబులెన్స్ ఏర్పాటు
- హెల్త్ డైరెక్టర్ ఆర్వి కర్ణన్..

వివరాలు 02లో..

# బాలవికాస పిల్లల జన్మదిన వేడుకల్లో పాల్గొన్న

# ఝాన్సీ రాజేందర్‌రెడ్డి





**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి17:**

**పట్టణ కేంద్రంలోని లైన్స్ క్లబ్** ఆవరణలో బాలవికాస 17వ మహిళా మహాసభల కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని బాలవికాస జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాలవికాస సంస్థ చేస్తున్న సేవలు అమోఘమని ఈ సంస్థ గురించి ఎంత చెప్పినా తక్కువే అని కొనియాడారు. మిగతా 2లో..

నేటి ఫోకస్ న్యూస్
ఆదివారం 18, ఫిబ్రవరి 2024

# తీరు మారలేదు.. ఆ ప్రభుత్వ ఉద్యోగి బడికి రాలేదు..



(మొదటిపేజీ తరువాయి..)

పనితీరు మారలేదు.. ఆ ప్రభుత్వ ఉద్యోగి బడికి రాలేదు.. ఎందుకు ఇంత నిర్లక్ష్యం.. సంబంధిత ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమా.. అంటూ మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉడిమిళ్ళ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు టీచర్స్ విద్యా బోధన అందిస్తున్నారు. బాలమణి, జ్యోతిలు టీచర్లుగా కొనసాగుతున్నారు. జ్యోతి మేటర్నరీ సెలవుల కింద అంతకుముందు ఆరు నెలలు లీవ్ తీసుకోవడం జరిగింది. తధానంతరం జనవరి 2వ. తేదీన జ్యోతి టీచర్ సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వకుండా రిజిస్టర్లో జైనింగ్ అయినట్టుగా సంతక%శీ% చేసుకొని వెళ్లిపోయారు. నాటి నుంచి నేటి వరకు ఆ ప్రభుత్వ ఉద్యోగి పాఠశాలకు దుమ్మా కొట్టడం జరిగిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

**స్కూల్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ వివరణ..**

ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్న జ్యోతి శనివారం రోజు వరకు బడికి రాకపోవడం పై నేటి ఫోకస్ న్యూస్ స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ అంజనమ్మను వివరణ కోరడం జరిగింది. స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఫోన్ ద్వారా తెలుపుతూ.... ఇప్పటికీ జ్యోతి అనే టీచర్ మాకు సమాచారం ఇవ్వకుండా వీధులకు హాజరు కాకపోవడం పై సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఉడిమిళ్ళ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న జ్యోతి అనే ఉద్యోగి ప్రభుత్వ ఉద్యోగిగా ప్రస్తుతం ఎక్కడ ఉందో మా దృష్టికి రాలేదని తెలిపారు.






# జాతరలో విస్తృత వైద్య సేవలు

**ములుగు, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 17:** హరిత హోటల్ వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా ఐఏఎస్ , హెల్త్ డైరెక్టర్ ఆర్ వి కర్ణన్ ప్రత్యేక సమీక్ష సమావేశం శనివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి అనసూయ సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మేడారం జాతరలో భక్తులకు విస్తృత వైద్య సేవలు అందించాలని భక్తుల రద్దీ పెరుగుతున్నా దృష్ట్యా వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండాలని అన్నారు. వైద్యులు దేవుడి తో సమానం అని అమ్మ జన్మిస్తే వైద్యులు పునర్జన్మ ఇస్తారని జాతర లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని వైద్య సదుపాయాలు, మందులు అందుబాటులో ఉండాలన్నారు. హెల్త్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ క్రిస్టినా ఐఏఎస్ మాట్లాడుతూ జాతర లో ముఖ్యంగా ఫుడ్ పాయిజన్ కాకుండా చూడాలని ఫుడ్ సేఫ్టీ అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని జాతరలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులు భక్తులకు తెలిసే విధంగా సైన్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. గద్దెల ప్రాంగణం లో తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం లో 24/7 వైద్య సేవలు అందించాలని మెడిసిన్ కూడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నా రు. హెల్త్ డైరెక్టర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ 40 జి వి కే అంబులెన్సు సేవలు భక్తులకు నిరంతరం అందుబాటులో ఉంటాయని తెలిపారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలలో నిరంతరం వైద్య సిబ్బంది ఉండే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జంపన్న వాగు పరిసర ప్రాంతాల్లో గజ ఈతగాళ్లు ఉండేలా చూడాలని ఎండలు తీవ్రంగా ఉన్నా నేపథ్యం లో క్యూ లైన్ లో ఉండే భక్తులకు ఓ ఆర్ ఎస్ అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ , జిల్లా వైద్య అధికారి డాక్టర్ అలేం అప్పయ్య , సామాజిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ జగదీష్ , ఏటూరు నాగారం ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ సురేష్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.







# బాలవికాస పిల్లల జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఝాన్సీ రాజేందర్‌రెడ్డి

(మొదటిపేజీ తరువాయి..)

అంతేకాకుండా ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరెన్నో చేపట్టాలని ఆకాంక్షించారు. సేవ చేయడంలో ఉన్న తృప్తి మరి ఎక్కడ దొరకదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్., మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్. ముద్దసాని సురేష్. కృష్ణారెడ్డి. బాలవికాస బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.





## మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఆధ్వర్యంలో

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు








**మిర్యాలగూడ, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 17:**

మిర్యాలగూడ పట్టణము వైదేహి టౌన్ షిప్ లో గల బి.ఆర్.యస్ పార్టీ కార్యాలయం నందు బి.ఆర్.యస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు గౌరవ శ్రీ. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70వ జన్మదినం సందర్భంగా మాజీ శాసన సభ్యులు శ్రీ. నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యములో మిర్యాలగూడ నియోజక వర్గ బి.ఆర్.యస్ పార్టీ శ్రేణులతో కలిసి భారీ కేకు కట్ చేశారు. అనంతరం బి.ఆర్.యస్ పార్టీ ప్రజాప్రతినిధులకు, శ్రేణులకు కేకు తినిపించి మాజీ ముఖ్యమంత్రి వర్యులు కె.సి.ఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కె.సి.ఆర్ నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో ఆనందంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, డీ.సీ.ఎం.స ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, మాజీ రైతు బంధు జిల్లా అధ్యక్షులు చింతారెడ్డి శ్రీనివాస రెడ్డి, జడ్పీ కో - అప్షన్ మెంబర్ మోషీన్ అలీ, ఏ.యమ్.సి వైస్ ఛైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, మాజీ ఏ.యమ్.సి ఛైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, జడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్, ఎం.పీ.పీ బాలు నాయక్, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, చౌగాని బిక్షం గౌడ్, పట్టణ బి.ఆర్.యస్ పార్టీ అధికార ప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, బి.ఆర్.యస్ సీనియర్ నాయకురాలు షెహనాజ్ బేగం, పట్టణ బి.ఆర్.యస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కార్యదర్శి పెండ్యం పద్మ, కోదాటి రమా, మాజీ ఎం.పీ.పీ జానయ్య, కరీం, కౌన్సిలర్లు ఇలియాస్, వజ్రం, సాధినేని శ్రీనివాస రావు, వద్దేపల్లి శ్రీనివాస్, మన్నెం శ్రీనివాస రెడ్డి, పశ్య శ్రీనివాస రెడ్డి, భీమలా నాయక్, మాజీద్, ఐల వెంకన్న, బాసాని గిరి, శ్రీను, శ్రావణ్ రెడ్డి, గోవింద రెడ్డి, చంటి, నల్లగతుల నాగభూషణం, యేసు, మిర్యాల మధుసూదన్, పండగ క్రాంతి, సచిన్, చిర్ర మల్లయ్య యాదవ్, మాజీ సర్పంచులు మజ్జిగపు పద్మ సుధాకర్ రెడ్డి, దుండిగాల శ్రీనివాస్, పేరాల కృపాకర్ రావు, చిర్ర మల్లేష్, జెర్రిపోతుల గిరిబాబు, చింతల వెంకటేశ్వర్లు, కొండారపు బ్రదర్స్, అంజి, కామిశెట్టి శ్రీను, చామర్తి వెంకటేశ్వర్లు, అలగుబెల్లి నాగరాజు, వీర నాయక్, రాము, ప్రభాకర్ రావు, రామవతరం, రామసింగ్, రవీందర్ నాయక్, పట్టణ బి.ఆర్.యస్ యూత్ అధ్యక్షులు దినేష్ యర్రమల్లా, తీరంశెట్టి కోటేశ్వర రావు, కిషన్ నాయక్, వినోద్, అసీమ్,డీ.సీ.ఎం శేకర్, జక్క నాగేశ్వర రావు, పద్మయ్య, బిక్షా నాయక్, రవి నాయక్, సంజీవ రెడ్డి, సురేష్ నాయక్, సింగన్న, ముత్తయ్య, శ్రీహరి, సైదా నాయక్, చదుర్ల శ్రీనివాస్, తుమ్మల ఏడుకొండలు, గౌతం, వాజీద్, గంగాదర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## లైబ్రేరియన్‌ను సన్మానించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):**

మహాత్మ జ్యోతిబాపులే సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లైబ్రరీయన్‌గా ఎంపికైన పెద్దమందడి మండలం స్కూల్ తండాకు చెందిన రవినాయక్‌ను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం శాలువాతో సన్మానించారు. నిరుపేద వ్యవసాయ కుటుంబంలో పుట్టి ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో ఉన్నత విద్యలను అభ్యసించి నేడు మహాత్మ జ్యోతిబాపూలే సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో లైబ్రరీయన్ గా ఎంపికయ్యానని గత పదేళ్ల పాలనలో ఉద్యోగ ఉపాధిల కోసం ఎదురుచూసిన ఫలితం లేకపోయిందని నేడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ఊరట లభించిందని లైబ్రరీ రవి నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రవి నాయక్‌ను అభినందిస్తూ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శాలువాతో సన్మానించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుద్యోగులందరికీ ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమారుడు వెంకటేష్ నాయక్ పాల్గొన్నారు.






# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

◆ హాజరైన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

**నాగార్జునసాగర్ (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 17:**

నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా పట్టణ కేంద్రంలో బస్టాండ్ సెంటర్ తెలంగాణ తల్లి విగ్రహం నందు సి.కె యూత్ అధ్వర్యంలో నిర్వహించిన కారణజన్ముడు, తొలి తెలంగాణ ముఖ్యమంత్రి, బి.ఆర్.యస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన "నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి" మొదటగా తెలంగాణ తల్లి విగ్రహంకు పులామాలలు వేసి, తదనంతరం మాజీ ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ 70వ జన్మదిన వేడుకల సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానుల నడుమ బర్త్ డే కేక్ ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, తిరుమలగిరి (సాగర్) మండల యం.పి.పి భగవాన్ నాయక్, మాజీ యం.పి.పి అల్లి పెద్ది రాజు యాదవ్, మాజీ హాలియా మార్కెట్ చైర్మెన్ ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డి, మండల కో ఆప్షన్ నెంబర్ షేక్ మున్నా, పట్టణ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి, జిల్లా మున్సిపల్ కౌన్సిలర్ ఫోరం అధ్యక్షులు వర్ర వెంకట్ రెడ్డి, 10వ వార్డ్ ఇంచార్జి బందిలి పెద్ద సైదులు, ముస్లిం మైనార్టీ నాయకులు అంజాద్ ఖాన్, షేక్ జలీల్, షేక్ మగ్బూల్, హుస్సేన్, జానీ, సి.కె యూత్ అధ్యక్షులు బండి రమేష్, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు మద్ది మడుగు మార్క్, బి.ఆర్.యస్ యూత్ అధ్యక్షుడు చారి, తిరుమలగిరి మండల బి.ఆర్.యస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తీరుమల్, బి.ఆర్.యస్ యువ నాయకులు బిజిలి సుధాకర్, సి.కె యూత్ సభ్యులు, మరియు కంచు కొమ్ముల నర్సింహ, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ కొత్త డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్

**మిర్యాలగూడ, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 17:**

మిర్యాలగూడ డిఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్ రాజు ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పీ.సీ.సీ మెంబెర్ చిరుమర్రి కృష్ణయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పయిడిమర్రి నర్సింహా రావు, రాష్ట్ర ఓ.బి.సి సెల్ కో ఆర్డినేటర్ మెరుగు శ్రీనివాస, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్, మిర్యాలగూడ మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బసవ-య్యా, బి.సి సెల్ కోటశ్రీనివాస్, మిర్యాలగూడ పట్టణ యూత్ నాయకులు అజయ్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు..

**(నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 17:**

మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించుకున్నారు. అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలోని ప్రశాంత్ నగర్ కాలనీలో శనివారం బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు మహిళలు, యువకులు, పెద్దలు మాజీ సీఎం చంద్రశేఖర రావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల పట్ల సీఎం కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఎంతోమందికి మేలు చేకూరాలని ఈ సందర్భంగా ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.








## సినీ, మూవీ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రాథోడ్‌ను సన్మానించిన లింగాల

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్ -బోనకల్లు ఫిబ్రవరి 17:**

బోనకల్ మండల కేంద్రానికి చెందిన శ్రీనివాస్ రాథోడ్ తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ ఎన్నికల్లో వైస్ ప్రెసిడెంట్ గా ఘన విజయం సాధించడంతో ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు శనివారం రాథోడ్ కు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా కమల్ రాజు మాట్లాడుతూ..బోనకల్లు ప్రాంతానికి చెందిన శ్రీనివాస రాథోడ్, హైదరాబాద్ సినీ ఇండస్ట్రీలో గత కొన్ని సంవత్సరాలుగా ఆర్టిస్టుగా ఉంటూ అక్కడ ఉన్నటువంటి మూవీ టీవీ ఎన్నికల్లో గత మూడుసార్లుగా పోటీ చేసి గెలుస్తూ ఓటమి ఎరుగని లీడర్ లా సినీ ఇండస్ట్రీలో ఉండటం చాలా ఆనందాన్ని కలిగించిందన్నారు. బోనకల్ ప్రాంతంలో టాలెంట్ ఉన్న యువకులకు రాథోడ్ తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ బోనకల్ మండల అధ్యక్షుడు మల్లికార్జునరావు,కార్యదర్శి పిఏ నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి బానోతు కొండ,మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మాజీ రైతు కన్వీనర్, వేమూరి ప్రసాదు, ఆ పార్టీ నాయకులు పార ప్రసాద్ , బంధం నాగేశ్వరరావు, నాగరాజు, తన్నీరు పుల్లయ్య, కాకాని శ్రీను, షేక్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,చింతకాని ఫిబ్రవరి 17:** చింతకాని మండలం నాగులవంచ రైల్వే స్టేషన్లో సమీపంలో పట్టాలు తప్పిన గూడ్స్ రైలు.ఖమ్మం నుండి విజయవాడ వైపు వెళ్తుండగా ఘటన పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం

## మీర్‌పేట్ మున్సిపల్ కమిషనర్‌గా చంద్రశేఖర్

**-శాలువా కప్పి ఘనంగా సన్మానించిన కార్పోరేటర్లు**

**మీర్ పేట్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)**

మీర్ పేట్ మున్సిపల్ కమిషనర్ గా చంద్రశేఖర్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టిన ఆయనను స్థానిక కార్పొరేటర్లు సిద్దాల లార్డ్స్ బీరప్ప, ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, ఉయ్యాల నవీన్ గౌడ్, లార్డ్స్ శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డిలు ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.







# వంగూరును సస్యశ్యామలం చేస్తాం..

■ **జడ్పీటీసీ కెవిఎన్ రెడ్డి**

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ ఫిబ్రవరి 17:**



మన వంగూర్ మండలాన్ని అన్ని విధాలుగా తీర్చి దిద్దుతానని జడ్పిటిసి కె.వి.ఎస్.రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఉన్న కెఎల్ఐ కాలువను సందర్శించిన కెఎల్ఐ జలసాధన సమితి అద్యక్షుడు, జడ్పీటీసీతో పాటు అధికారులు సందర్శించారు. కెఎల్ఐకి సంబంధించిన ఈఈ, డిఈ, ఏఈ, జెఈ జెడ్పిటిసి నాయకులు కాల్వపనులను క్షుణంగా పరిశీలించడం జరిగింది. కాలువను పూర్తి స్థాయిలో పర్యవేక్షించి, కాలువ ఆయకట్టు విస్తీర్ణం పెంచి నూతనంగా కాలువలను నిర్మించాలన్నారు. రాబోయే పంట సీజన్ వరకు వంగూరు మండలంలోని అన్ని చెరువులను నింపి పంట పొలాలకు నీళ్లతో నింపి సస్యశ్యామలం చేసే విధంగా పనులు చేపట్టాలని అధికారులను సూచించడం జరిగింది. అవసరమైన నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి మంజూరు చేయిస్తామన్నారు. పనులను నాణ్యతతో చేయించాలని కాలువలో అసంపూర్తిగా ఉన్న పనులను కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. నిధుల కొరత లేకుండా చూస్తానని తెలిపారు. రాబోయే రోజుల్లో వంగూరు మండలం అన్ని విధాలుగా సస్యశ్యామలం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షుడు పండిత్ రావ్, ప్రచార చైర్మన్ పాండురంగారెడ్డి, శంకర్ యాదవ్, వేమారెడ్డి, కృష్ణారెడ్డి, తిరుమలేష్, మధుకర్ రెడ్డి, సంతోష్, ముత్యాల్ రెడ్డి, జనార్ధన్, హరీష్ రెడ్డి, అరవింద్ రెడ్డి, చంద్రశేఖర్ లతో పాటు నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహంకాళి దేవాలయ భూమి రక్షణకు శాంతి ర్యాలీ

## ప్రతి ఒక్కరు హాజరై అమ్మవారి దేవాలయ స్థలాన్ని రక్షించుకుందాం..




**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ తిరుమలగిరి లాల్ బజార్ లోని ఈ నెల21వ తేదీన మహంకాళి దేవాలయం భూమిని పరిరక్షించేందుకు, శాంతియుతమైన ర్యాలీని నిర్వహించాలని, టెంపుల్ కమిటీ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ అధ్యక్షుడు మురళి ముదిరాజ్, కమిటీ సభ్యులు భక్తవచలం, జగదీష్, నిరంజన్ తదితరులు మాట్లాడుతూ... ఆలయం పరిసర ప్రాంతాల భూమి అంతా దేవాలయాన్నికి చెందిన భూమిని కొందరు స్వార్థపరులు అమ్మవారి స్థలాన్ని కొనుగోలు చేశామని, భక్తులు కి అసౌకర్యాన్ని కలిగిస్తున్నారని వారు ఆరోపించారు. ఎంతో చారిత్రాత్మమైన లాల్ బజార్ మహంకాళి దేవాలయం భూమిని పరిరక్షించేందుకు తాత్కాలికంగా ప్రొటెక్షన్ కమిటీ వేసుకున్నామని, ప్రతి ఇంటికి దేవాలయ భూమి కబ్జా గురించి తెలియజేస్తూ, ఉద్యమం చేపడతామని, భక్తులతో ఈ నెల 21వ తేదీ సాయంత్రం ర్యాలీ నిర్వహిస్తున్నామని ఎంతో విశిష్టత మైన ఈ దేవాలయము వేడుకలు నిర్వహించేందుకు భూమిని కాపాడుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహంకాళి దేవాలయ కమిటీ సభ్యులు లాల్ బజార్ తిరుమలగిరి గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా

**మాడుగులపల్లి (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 17:**

ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్నా ట్రాక్టర్ పై కేసు నమోదు చేసిన ఘటన మాడ్గులపల్లి మండల కేంద్రం లో జరిగింది. మాడ్గుల పల్లి యస్.ఐ కె. నరేష్ తెలిపిన వివరాల ప్రకారం తేది 17-02-2024 రోజున ఆగమోత్కూర్ గ్రామ శివారులో టి.యస్ 05 యఫ్. యల్ 9347 నెంబర్ గల ట్రాక్టర్ తనిఖీ చెయ్యగా ఏలాంటి అనుమతి పత్రాలు లేకపోవడం వల్ల ట్రాక్టర్ డ్రైవర్ జక్కల మధు తన యెక్క ట్రాక్టర్ లో అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారు అని తెలిసి స్టేషన్ కి తీసుకొచ్చి కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు తెలిపారు.



## జ్యోతిబాపూలే విగ్రహానికి, సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 17:**

తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బి.సి కుల గణన చేపట్టే విధంగా తీర్మానం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కాంగ్రెస్ పార్టీ బి.సి ల తరపున కృతజ్ఞతలు తెలియజేయటం జరిగింది. బి.సి ల ఆరాధ్య దైవమైన జ్యోతిబాపూలే యొక్క విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి విద్య ఆర్థిక రాజకీయ రంగాలలో బి.సి లు రాణించాలని కొనియాడడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పి.సి.సి డెలిగేట్ నెంబర్ చిరుమర్రి కృష్ణయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పగిడి రామలింగయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్, శ్రీనివాస్, రాష్ట్ర ఓ.బి.సి సెల్ కోఆర్డినేటర్ మెరుగు శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు బసవయ్య, పట్టణ బి.సి సెల్ అధ్యక్షులు జానపాటి రవి, నియోజకవర్గ బి.సి సెల్ అధ్యక్షులు కోటా శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు పోలగాని వెంకటేష్ గౌడ్, వేములపల్లి మండల బి.సి సెల్ అధ్యక్షులు కోలా పెద్ద సైదులు, పోలిశెట్టి అజయ్, నక్క శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



